క్లుప్తంగా

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

నయీంనగర్: హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు ఆరుట్ల రామాచార్యులు తెలిపారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో హనుమకొండ హనుమద్గిరి హనుమాన్ దీక్షా అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షుడు గందె కృష్ణ, కె.రవికుమార్, రాజు, మహేందర్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్రవంతికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసూటికల్ సైన్సెస్‌లో పరిశోధకురాలు కురువెల్ల స్రవంతికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎవల్యూయేషన్ ఆఫ్ న్యూరోప్రొటెక్టివ్ యాక్టివిటీ ఆఫ్ సమ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి స్రవంతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో స్రవంతి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

శ్వేతార్కలో వరుణ హోమం



కాజీపేట: ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో అర్చకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో శ్వేతార్కుడికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతి పూజలు జరిపించారు. ఎండ తీవ్రత తగ్గాలని దేవాలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు సాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో వరుణ హోమం నిర్వహించారు.

రంగనాథస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం



కాశిబుగ్గ: పౌర్ణమిని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని పురాతన రంగనాథస్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, చిలుపూరి సురేష్, సుల్తానా సమ్మక్క, మౌఠం శ్రీనివాస్, కూరపాటి రోజా, మంచాల సృజన తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణం కలిగిన వ్యక్తినే ఎన్నుకోవాలి

హన్మకొండ: నల్లగొండ – వరంగల్ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఉప ఎన్నికలో ప్రజా సేవా గుణం కలిగిన వారినే ఎన్నుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ కుందూరు గోపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీపాద సోమయ్య సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటు హక్కు కలిగిన పట్టభద్రులైన వర్కింగ్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, నిరుద్యోగ పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రశ్నించే నాయకుడినే ఎమ్మెల్సీగా గెలిపించాలి

నయీంనగర్: చట్టసభలో ప్రశ్నించే పోరాటయోధుడిని గ్రాడ్యుయేట్లందరు బలపరచాలని తెలంగాణ విటల్, సామాజిక ఉద్యమ నేత పృథ్వీరాజ్, విద్యార్థి రాజకీయ పార్టీ అధ్యక్షుడు హెచ్.సునీల్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి బక్క జడ్సన్‌ను పార్టీలకు అతీతంగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రమోహన్, దశరథం, నిరుద్యోగ పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో నాయకుల నిమగ్నం

సాక్షి నెట్‌వర్క్: ప్రధాన పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ప్రచారం నిమగ్నమయ్యారు. తమ పార్టీ అభ్యర్థి గెలుపునకు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు నగరంలో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. కరపత్రాలు పంచుతూ గ్రాడ్యుయేట్ల నుంచి ఓట్లు అభ్యర్థించారు. తమ పార్టీ నాయకుడినే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బుద్ధుడి బోధనలు అనుసరణీయం



ఆర్ట్స్ కళాశాలలో బుద్ధుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



హనుమకొండ అంబేడ్కర్ కూడలిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్, బౌద్ధులు



బుద్ధుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న పింగిళి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: బుద్ధుడి బోధనలు అనుసరణీయమని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి సూచించారు. బుద్ధ పూర్ణిమ వేడుకలను కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుడి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుడి బోధనలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. ప్రపంచంలో పలు దేశాల్లోను బుద్ధుడి బోధనలు విస్తృత ప్రచారం పొందాయని గుర్తుచేశారు. ముఖ్యంగా ధార్మిక రంగాన్ని బౌద్ధం విప్లవీకరించిందని, అందులో భాగంగానే నైతికత, మానవీయ విలువలను జోడించి సామాన్య మానవులకు చేరువయిందని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళాదేవి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ కూడలిలో..

హన్మకొండ: హనుమకొండ అంబేడ్కర్ కూడలిలోని బుద్ధుడి ప్రతిమ వద్ద భారతీయ బౌద్ధ మహాసభ, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతిని గురువారం జరుపుకున్నారు. పంచశీల జెండాను భారతీయ బౌద్ధ మహాసభ, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపిన భగవాన్ బుద్ధుడు తమ దేశవాసి కావడం ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. వరంగల్‌లో బౌద్ధాన్ని ప్రచారం చేసిన దళిత నాయకుడు కట్టయ్య సేవలు వెలకట్టలేనివని గుర్తుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్, డాక్టర్ వెంకట్, ఆయా సంఘాల ప్రతినిధులు కుమ్ముల సురేందర్, సింగారపు రవి ప్రసాద్, వెంకట స్వామి, తరాల రాజమణి, కే.జగన్, తులసి నారాయణ, సాంబయ్య, కొమ్ముల పూజ, జవ్వాజి కిషన్, జట్టి విక్రమ్, మార్త రాజేష్, రేణిగుంట్ల సుమన్, కే.పవన్ కల్యాణ్, కొండ్ర నర్సింగరావు, పడుగుల నరసయ్య, మేదరి సారంగపాణి, కుమార్ పాల్గొన్నారు.



మామునూరు: బుద్ధుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏకశిల యూత్ సభ్యులు

పింగిళి కళాశాలలో..

హన్మకొండ అర్బన్: నగరంలోని వడ్డెపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని బుద్ధుడి విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుడి బోధనలు ఎంతగానో దోహదపడ్డాయని వివరించారు. బుద్ధుడు సరళమైన, తాత్వికత, ఆచరణాత్మక విధానాలతో సమాజాన్ని ప్రభావితం చేశాడని కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది రజిత, జయ, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిమ్మాపురం గ్రామంలో..

మామునూరు: ఖిలా వరంగల్ మండలం తిమ్మాపురం గ్రామంలో ఏకశిల యూత్ అసోసియేషన్ ప్రతినిధి మ్యాకల సూరయ్య ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగాని రవీందర్, భారతీయ బౌద్ధ మహాసభ కేంద్ర కమిటీ సభ్యుడు మిద్దెపాక ఎల్లయ్య హాజరై బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాకయ్య, ఇల్లందుల వెంకటస్వామి, కుమారస్వామి, భీమలింగం, ఐలయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో..

హన్మకొండ చౌరస్తా: బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని హనుమకొండ 5వ డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ ఫేజ్ -1 కాలనీలో గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలను నిర్వహించారు. బుద్ధుడి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, మొట్ల మనోహర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, మాదారపు ఉదయ్‌కిరణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, రవికిరణ్, భిక్షపతి, నరేష్, మనోజ్ పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మవిశ్వాసం పెంపు



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే నాయిని

వరంగల్ స్పోర్ట్స్: ఆత్మరక్షణకు దోహదపడే మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో శారీరక దృఢత్వమే కాకుండా మానసికంగా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. యూనివర్సల్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ గోవా ఆధ్వర్యంలో ఈనెల 19, 20వ తేదీల్లో గోవాలోని మనోహర్ పారికర్ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ కరాటే పోటీలు జరిగాయి. ఆ పోటీల్లో హనుమకొండ బీఎంఆర్ కరాటేడూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు బంగారు, వెండి పతకాలు సాధించారు. ఈమేరకు వారు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో గురువారం కలవగా వారిని నాయిని సన్మానించారు. 6 దేశాలు, 18 రాష్ట్రాల నుంచి 2,700ల మంది క్రీడాకారులు పాల్గొన్న పోటీల్లో హనుమకొండకు చెందిన ఎం.లాస్య కటాస్‌లో గోల్డ్ మెడల్, కుమిటీ విభాగంలో బ్రాంజ్ మెడల్, శ్రీమాన్‌రావు కటాస్‌లో సిల్వర్, కుమిటీ కేటగిరీలో గోల్డ్ మెడల్, ఎండీ.ఇర్ఫాన్ కటాస్‌లో సిల్వర్, కుమిటీలో గోల్డ్, సీహెచ్ శివాత్మిక కటాస్‌లో గోల్డ్ మెడల్, కుమిటీ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు అకాడమీ తెలంగాణ ప్రెసిడెంట్ బండారి సంతోష్ వివరించారు. కార్యక్రమంలో అకాడమీ సెక్రటరీ కర్రు వెంకటేష్, కోచ్‌లు సుప్రియ, వైష్ణవి, దినేష్, గణేష్, కరుణాకర్, రణదీప్, రాజు, సాయివర్ధన్, దేవదాస్, ఆసియా పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌వి ఒకే విధానాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

హన్మకొండ: కాంగ్రెస్, బీఆర్ఎస్ లాలూచీపడి తమ తప్పులను పట్టించుకోవద్దని ఒప్పందం చేసుకున్నాయని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. హనుమకొండ హంటర్‌రోడ్డులోని పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని విమర్శించి, నేడు సీఎంగా రేవంత్ రెడ్డి అవే అప్పులు చేస్తున్నారని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం, ప్రజల పక్షాన నిలబడి ప్రత్యక్షంగా పోరాడేది బీజేపీ మాత్రమేనన్నారు. బీజేపీ బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పార్లమెంట్ ప్రభారీ వి.మురళీధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, నాయకులు తాళ్లపల్లి కుమారస్వామి, రావుల కిషన్, సరోత్తం రెడ్డి, కొలను సంతోష్ రెడ్డి, కొండి జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో శ్రీకాంత్‌కు గోల్డ్‌మెడల్



డాక్టర్ శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న టీబీఏ బాధ్యులు

వరంగల్ స్పోర్ట్స్: ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని గోపిచంద్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి డాక్టర్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో హనుమకొండకు చెందిన డాక్టర్ శ్రీకాంత్ సాయబోయిన గోల్డ్‌మెడల్ సాధించారు. తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో డాక్టర్ శ్రీకాంత్‌ను గురువారం సన్మానించారు. అనంతరం టీబీఏ రాష్ట్ర అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మైక్రో బ్యాడ్మింటన్ కప్‌ను అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. సెక్రటరీ కామిద్రి పవన్, కోశాధికారి గద్దం కేశవమూర్తి, డీఎస్ఏ బ్యాడ్మింటన్ కోచ్ కూరపాటి రమేష్, అసోసియేషన్ బాధ్యులు తమ్మడపెల్లి రాజు, పోరిక విజయ్‌కుమార్, కే.శ్రీనివాస్, బాలకృష్ణ, బుర్ర సుధాకర్, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, వేణు, రఘు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జయప్రకాశ్ ట్రోఫీ విజేత జనగామ

- అంతర్ జిల్లాల పోటీలకు ఎంపిక
- ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



ట్రోఫీ అందుకుంటున్న జనగామ జిల్లా జట్టు

వరంగల్ స్పోర్ట్స్: మూడు రోజులుగా కొనసాగుతున్న జయప్రకాశ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. వరంగల్‌లోని లాల్‌బహదూర్ కళాశాలలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను వరంగల్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ద ప్రవీణ్ టాస్ వేసి ప్రారంభించారు. నాకౌట్ పద్ధతిలో సాగిన పోటీల్లో ఫైనల్‌లో ములుగు, జనగామ జిల్లా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జనగామ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్లను కోల్పోయి 205 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ములుగు జట్టు నిర్ణీత 20 ఓవర్లను ఎదుర్కొని 10 వికెట్లను కోల్పోయి 126 పరుగుల మాత్రమే చేసి చతికిలపడింది. దీంతో 79 పరుగుల తేడాతో ములుగుపై జనగామ జట్టు ఘన విజయం సాధించింది. మూడు రోజుల పాటు సాగిన క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు వరంగల్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ (మార్షల్) తెలిపారు. ఈనెల 24నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనున్న అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో వారు పాల్గొంటారని శ్రీనివాస్ వివరించారు.

మార్కెట్‌లో మిర్చి బస్తా మిస్సింగ్



రైతు కొమురయ్య

వరంగల్: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డులో మిర్చి బస్తా మిస్సింగ్ అయింది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్‌కు చెందిన రైతు కొమురయ్య గురువారం 40 మిర్చి బస్తాలను విక్రయించేందుకు మార్కెట్‌కు తీసుకువచ్చి యార్డులో పెట్టారు. కాంటాల సమయంలో చూడగా అందులో నుంచి ఒక బస్తా తక్కువ ఉండడంతో మార్కెట్ అధికారులకు సదరు రైతు ఫిర్యాదు చేశారు. దీంతో మార్కెట్ అధికారులు యార్డుల్లోని సీసీ కెమెరాల్లో పరిశీలించేందుకు చర్యలు తీసుకున్నారు. సీసీటీవీ ఫుటేజీల్లో పరిశీలించిన అనంతరం రైతుకు బస్తా అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రేడ్ -2 కార్యదర్శి రాము తెలిపారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎస్ఎంఆర్ విద్యార్థి ఎంపిక



గోయల్‌ను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి దర్శ్ గోయల్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 25, 26వ తేదీల్లో మలేషియాలో జరగనున్న ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో అండర్ 14 – 15 బాలుర విభాగంలో బ్లాక్ బెల్ట్ కేటగిరి కటాస్ అండ్ స్పారింగ్ ఈవెంట్లలో పాల్గొనున్నాడు. ఈమేరకు హనుమకొండ నక్కలగుట్టలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గోయల్‌ను కరస్పాండెంట్ వెలగందుల ముక్తీశ్వర్, ప్రిన్సిపాల్ జయప్రభ, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ఉచిత మొబైల్ వైద్యసేవలతో మేలు



భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

హన్మకొండ అర్బన్: ఉచిత మొబైల్ వైద్య సేవలుఆలయ ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని హనుమకొండశ్రీనివాస్, వెయ్యి గండ్ల రమేష్, సిబ్బంది సోఫియా, సాయి మందిర్ చైర్మన్ మతుకుమల్లి హరిగోపాల్‌సైమన్, తదితరులు పాల్గొన్నారు. అన్నారు. ఏషియన్ శ్రీదేవి మాల్ సమీపంలోని సాయి మందిరం ఆవరణలో ఆదిత్య బిర్లా ఫౌండేషన్ సారథ్యంలో స్మైల్ ఫౌండేషన్ మొబైల్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ సేవలను గురువారం భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ కమలాకర్ పర్యవేక్షణలో భక్తులకు డాక్టర్ సిద్ధార్థ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న న్యాయవాదులు



కాజీపేట రూరల్: నగదు అందజేస్తున్న యూనియన్ నాయకులు

వరంగల్: వరంగల్ ఎల్‌బీనగర్‌కు చెందిన మహిళా న్యాయవాది కందుకూరి సృజన ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించి రూ.50,500లను అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కె.పూర్ణచందర్, హనుమకొండ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రటరీ పి.చిరంజీవి, ఈసీ మెంబర్ పి.అనిల్‌కుమార్, అమృతరావు, డి.అనిల్, సునిల్, జోషి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టెక్నీషియన్ కుటుంబానికి..

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్‌లో టెక్నీషియన్ -1గా పని చేస్తూ మరణించిన రౌతు దయాకర్ కుటుంబానికి రైల్వే నుంచి ఆర్థిక సాయం అందజేసినట్లు రైల్వే నాయకులు గురువారం తెలిపారు. రైల్వే సీసీఎస్ నుంచి డెత్ రిలీఫ్ ఫండ్ రూ.10 వేలు, రైల్వే సెటిల్‌మెంట్ ఫండ్ నుంచి రూ.25 వేలను కుటుంబ సభ్యులకు అందజేసినట్లు రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ లోకోషెడ్ బ్రాంచ్ ట్రెజరర్ గిరిమిట్ల రాజేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు రవికిరణ్, భాస్కర్‌రెడ్డి, తిరుపతి, నరేష్, నాగరాజు, సురేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

దొమ్మరి సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

హసన్‌పర్తి: ఉమ్మడి వరంగల్ జిల్లా దొమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా హసన్‌పర్తికి చెందిన ముస్కు సుధాకర్, వంగపహాడ్‌కు చెందిన ముస్కు దేవేందర్, అధ్యక్షుడిగా ల్యాదెళ్లకు చెందిన కలసాని రాజేష్, ఉపాధ్యక్షులుగా ముస్కు అభిలాష్, ముస్కు కిరణ్, ప్రధాన కార్యదర్శులుగా పాకనాటి రాజేష్, ముస్కు సురేష్, కోశాధికారిగా ముస్కు రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా కాళిదాసు సాంబయ్య, సహాయ కార్యదర్శిగా ముస్కు రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కుటుంబ సభ్యులకు వృద్ధుడి అప్పగింత



వృద్ధుడిని అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

కాశిబుగ్గ: మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయిన వృద్ధుడిని వరంగల్ ఆర్పీఎఫ్ పోలీసులు చేరదీసి బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం రాత్రి అప్పగించారు. ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్టకు చెందిన పార్సి మనోహర్(85) మతిస్థిమితం సరిగాలేక బుధవారం ఉదయం ఇంటి నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చి అక్కడ నుంచి గుర్తు తెలియని రైలులో వరంగల్‌కు చేరుకున్నాడు. అతడి ఆచూకీని ఆర్పీఎఫ్ సిబ్బంది సేకరించి వృద్ధుడి మనువడు సాయి తేజకు అప్పగించారు.

పెరిగిన ధరలకనుగుణంగా జీతాలు పెంచాలి



ధర్నా చేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో వివిధ విభాగాలు, కళాశాలల్లో 16 పీరియడ్‌ల వర్క్ లోడుతో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లను కాంట్రాక్టు లెక్చరర్లుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈమేరకు పార్ట్‌టైం లెక్చరర్ల ఆందోళన గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పార్ట్‌టైం అధ్యాపకులు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు పెరిగిన రేట్లకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్ట్‌టైం లెక్చరర్లు భాగ్యమ్మ, వాణిదేవి, మాధవి, అన్నపూర్ణ, కవిత, మయూరి, వినోద, సుమంత్, సుధీర్, దేవోజీనాయక్, ప్రశాంత్, సంజీవ్, రజనీకాంత్, నాగేశ్వర్‌రావు, రవీందర్, కుమార్, బక్కి శ్రీనివాస్, కిరణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సమర్థులనే వీసీలుగా నియమించాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించే సామర్థ్య ఉన్న వారినే వైస్ చాన్సలర్లుగా నియమించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు కోరారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తమ అనుయాయులను వీసీలుగా నియమించడం వలన విశ్వవిద్యాలయాలు నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ఈ క్రమంలో అనుభవం, సమర్థత, అర్హతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఆధార్ సెంటర్‌ను వినియోగించుకోవాలి

ఖిలా వరంగల్: తహసీల్దార్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధార్ కార్డులో బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్, ఇతర సవరణలు, మార్పులు, చేర్పుల కోసం ఏర్పాటు చేసిన సెంటర్‌ను వినియోగించుకోవాలని కోరారు.

హెడ్ కానిస్టేబుల్ జయరాజ్‌కు సన్మానం



మడికొండ: రెవెన్యూ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్ సందీప్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాతలను గురువారం సన్మానించారు. మడికొండ పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ ఇప్పటి వరకు 34 సార్లు ఓ నెగిటివ్ రక్తం దానం చేయగా, ఆయనకు జ్ఞాపిక అందించి సన్మానించారు.

ప్రధాన పార్టీలకు ఓట్లడిగే అర్హత లేదు

హన్మకొండ: ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఓటు అడిగే హక్కు లేదని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో టీజీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన గురువారం రాత్రి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని క్రాంతి కుమార్ కోరారు. కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆయా పార్టీలు సంఘాల నాయకులు కొంగ వీరస్వామి, చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్ గాద్దే, ఏదునూరి రాజమౌళి, సాగంటి మంజుల, దేవిక, సింగారరపు అరుణ, ధారబోయిన సతీష్, తాడిశెట్టి కార్తీక్, రాజేశ్వర్ రావు, జన్ను సాంబయ్య, గురిమిళ్ల రాజు, తాడూరి మోహన్, జూకంటి రవీందర్, శోభ, నలబోల అమర్, సంజయ్, నితిన్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్ కుమార్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

గుడి, కమ్యూనిటీ హాల్ నిర్మించాలి



హన్మకొండ: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్‌ను నైనాల గ్రామ ముదిరాజ్‌లు కలిశారు. హనుమకొండ నందిహిల్స్ కాలనీలోని స్వగృహంలో ఆయనను మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామ ముదిరాజ్‌లు గురువారం కలిసి నైనాల గ్రామంలో పెద్దమ్మ గుడి, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, నెల్లికుదురు మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బత్తిని వెంకన్న, నారబోయిన వెంకన్న, తోట యాకయ్య, తోట నరసయ్య, మల్లయ్య, యాకయ్య, వీరస్వామి, గుట్టయ్య, అనిల్, సురేష్, మల్లయ్య పాల్గొన్నారు.